# నీతి కథలు



# పంచతంత్ర కథలు



సంకలనం

శ్రీచైతన్య

# నీతి కథలు



సంకలనం
శ్రీచైతన్య

వెల
రూ.30

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | నయవంచన | 5 |
| 2. | కముజుపిట్ట సాక్ష్యం | 10 |
| 3. | బానిస యువకుడు | 13 |
| 4. | దురాశ | 16 |
| 5. | ఫకీరుగా మారిన దొంగ | 20 |
| 6. | తొందరపడ్డ సుల్తాన్ | 22 |
| 7. | అజీబ్ అదృష్టం | 25 |
| 8. | ఇద్దరు మోసగాళ్ళు | 28 |
| 9. | విజయరహస్యం | 31 |
| 10. | దొంగ - దొంగ | 34 |
| 11. | వేయి వరహాల సలహాలు | 36 |
| 12. | చివరి కోరికలు | 41 |
| 13. | రాక్షసుడు - ఇద్దరు పిల్లలు | 47 |
| 14. | రాత్రి - పగలు | 51 |
| 15. | సింహగడ్ కోట ముట్టడి ! | 55 |
| 16. | బంగారు చేప - నక్క - చిన్నా | 61 |
| 17. | సాహసం పందిపిల్ల ! | 67 |
| 18. | సలహాల దుకాణం | 70 |

# 1. నయవంచన

బాగ్దాదు నగరపరిసరాల్లోని, ఒక గ్రామంలో ఎండవేళ కొందరు చెట్టునీడన కూర్చుని మాట్లాడుకుంటున్నారు. వాళ్ళ దగ్గిరకు ఒక నడివయసువాడు వచ్చాడు. వాడా గ్రామస్థుడు కాదు. బాగా దుమ్ముకొట్టుకుని వున్న అతడి దుస్తులూ, వట్టినే అటూ ఇటూ తలాడిస్తూ వాడు నడుస్తున్న తీరూ చూస్తే ఎవరో పిచ్చివాడిలా వున్నాడు.

వాడు చెట్టుకింద వున్నవాళ్ళను సమీపించి, అందరి ముఖాలకేసీ ఒకసారి పరీక్షగా చూసి, "సుఖాన్ని అంటిపెట్టుకునే దుఃఖం వుంటుంది ; విజయం వెన్నంటే అపజయం నడుస్తుంది !" అన్నాడు.

గ్రామస్థులు వాణ్ణి, "నువ్వు చెప్పదలచుకున్నదేమిటి ?" అని అడిగారు.

"నా జీవితానుభవం ద్వారా గ్రహించిన సత్యాన్ని, మీకు చెప్పాను. ఆ అనుభవం ఏమిటో వినండి !" అంటూ వాడు యిలా చెప్పసాగాడు.

బాగ్దాదు నగరద్వారానికి ఒక కాపలా భటుడుండేవాడు. ఒకనాటి వెన్నెలరాత్రి అతడు ద్వారానికి చేరగిలబడి కునికిపాట్లు పడుతుండగా, ఒక మృదువైన హస్తం వాడి భుజాన్ని తాకింది. వాడు చప్పున కళ్ళు తెరిచాడు. ఎదురుగా ఒక అందమైన స్త్రీ చిరునవ్వు నవ్వుతూ, వాడికి కనిపించింది.

కాపలాభటుడామెను, "ఎవరునువ్వు ? ఇంత రాత్రివేళ యిక్కడ నీకేంపని?" అని అడిగాడు.

ఆ స్త్రీ వెంటనే జవాబు చెప్పకుండా, భటుడిచేతిలో కొన్ని వెండినాణాలు పెడుతూ, మరొకసారి చిరునవ్వు నవ్వింది.

"నేను లంచగొండిని కాదు !" అన్నాడు కాపలాభటుడు.

"ఇది లంచంకాదు. లంచమంటే, ఒక చెడ్డపనిలో సాయపడేందుకు యిచ్చే డబ్బు. ఇప్పుడు నేను యిచ్చిన డబ్బు, ఒక మంచిపనిలో నువ్వు, నాకు సాయపడేందుకు," అన్నదా స్త్రీ.

"ఏమిటంత మంచి పని ?" అని అడిగాడు కాపలాభటుడు.

# 5. ఫకీరుగా మారిన దొంగ

బాగ్దాద్ నగరంలో, కమలుద్దీన్ అనే వస్త్రాల వ్యాపారి వుండేవాడు. ఒకనాటి చీకటి పడేవేళ, ఆయన దుకాణం మూసి, ఇంటికి బయలుదేరాడు. ఆయన చేతిలో, ఆనాటి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బు సంచీ వున్నది.

కమలుద్దీన్ కొంతదూరం రాజమార్గాన నడిచి, అంతగా జనసంచారం లేని ఒక్క పక్కవీధిలో ప్రవేశించాడు. హఠాత్తుగా ఒక యువకుడు వెనకవైపు నుంచి వచ్చి, అతడి చేతిలో వున్న డబ్బు సంచీ లాక్కుని పరిగెత్తసాగాడు, కమలుద్దీన్ దొంగ, దొంగ అంటూ కేకలు పెట్టాడు. ఆ దారి వెంట వస్తున్న కొందరు పారిపోతున్న యువకుడి వెంటపడి పట్టుకున్నారు.

కమలుద్దీన్‌కు పోయిన డబ్బు దొరికింది. దొంగను పట్టుకున్నవాళ్ళు, వాణ్ణి తిన్నగా కొత్వాలు దగ్గిరకు లాక్కుపోయారు.

ఈ కొత్వాలు పరమ కోపిష్ఠి. అతను క్షమించమని దీనంగా వేడుకుంటూ గట్టిగా పాదాలు పట్టుకున్న యువకుణ్ణి, “ఒరే, నీకెన్ని గుండెలు ! దుర్మార్గుడా, నేను కొత్వాలుగా వుండగా, నగరంలో దొంగతనమా ?” అంటూ గట్టిగా తన్నాడు.

ఆ దెబ్బకు యువకుడు ఎగిరి వీధిలో పడ్డాడు. అయితే, వాడు మరుక్షణంలోనే బంతిలా ఎగిరి అక్కణ్ణించి పరిగెత్తసాగాడు. వాణ్ణి పట్టుకునేందుకు కొందరు భటులు వెంటబడ్డారు. కాని, యువకుడు వాళ్ళకు అందకుండా నగర పరిసరాలు దాటి పారిపోయాడు. అయినా, భటులు వదలక, వాణ్ణి వెంటబడి తరమసాగారు.

ఇప్పటికే బాగా అలసిపోయిన దొంగకు, దారి పక్కన వున్న ఒక కొండ గుహలో చిన్ని దీపపు కాంతి కనబడింది. అందులో ఒక ఫకీరు నివసిస్తున్నాడు. దొంగ చప్పున గుహలోకి వెళ్ళాడు. ఆ సమయంలో ఫకీరు లేడు. దొంగ అక్కడ దొరికిన ఒక దుప్పటి కప్పుకుని, ప్రార్థన చేస్తున్నవాడిలా కూర్చున్నాడు.

కొద్దిక్షణాల్లో భటులు అటుకేసి పరిగెత్తుకువచ్చి, గుహలోకి తొంగిచూస్తూ, “అయ్యా, ఇటుగా ఎవరైనా పరిగెత్తుకురావడం చూశారా ?” అని అడిగారు.

## 11. వేయి వరహాల సలహాలు

భువనగిరిని పరిపాలించే సుదర్శనసేనుడికి తన కుమారుడు రవిచంద్రుడి స్వభావం ఏమాత్రమూ నచ్చలేదు. యుక్తవయస్కుడైనప్పటికీ అతనిలోని మృదుస్వభావం మారలేదు. ఇలాంటి సాధుస్వభావి సింహాసనాన్ని అధిష్ఠించి రాజ్యవ్యవహారాలను ఎలా సమర్థవంతంగా నిర్వహించగలడా అని రాజు తరచూ విచారగ్రస్తుడయ్యేవాడు.

ఒకనాడు రాజు మహారాణి విమలాదేవితో "దీనికంతకూ కారణం నువ్వు. నువ్వు చూపిన మితిమించిన గారాబమే వాణ్ణి ఎందుకూ కొరగానివాణ్ణిగా తయారుచేసింది. రాజు ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోవగల దృఢచిత్తుడై ఉండాలి. వీడెలా రాజ్యపాలన చేయగలడో ఏమో !" అన్నాడు.

"మృదుస్వభావంగల రాజే ప్రజల కష్టనష్టాలను అర్థం చేసుకుని చక్కగా రాజ్యపాలన చేయగలడు. మన రవిచంద్రుణ్ణి గురించి తమరేమీ విచారపడనవసరం లేదనుకుంటాను. అయినా, మన కుమారుడు దేశసంచారం చేసి వస్తే లోకజ్ఞానం పెరిగి దృఢచిత్తుడు కాగలడు కదా ?" అన్నది రాణి విమలాదేవి.

రాజుకు కూడా ఇది మంచి ఆలోచనగా తోచింది. ఆయన వెంటనే యువరాజును పిలిపించి, "రవిచంద్రా ! త్వరలో నీకు రాజ్య పట్టాభిషేకం చేయదలిచాను. అంతకుముందు నువ్వు రాజ్యమంతటా సంచరించి, ప్రజల స్థితిగతులనూ, లోకం పోకడనూ తెలుసుకుని లోకజ్ఞానం పెంపొందించుకోవడం చాలా అవసరం. అన్నిటికన్నా అనుభవజ్ఞానం విలువైనది," అన్నాడు.

రవిచంద్రుడు తండ్రిమాటను శిరసావహించి, సామాన్య పౌరుడిలా గుర్రం మీద నగర సంచారానికి బయలుదేరాడు. మధ్యాహ్నానికి నగరం శివార్లలో ఉన్న ఒక గ్రామం పొలిమేరను చేరుకున్నాడు. ఒక చెట్టుకింద విశ్రాంతి తీసుకుంటూండగా, దగ్గరలోవున్న ఇంటినుంచి రెండు కంఠస్వరాలు వినిపించాయి.

"గుడి పూజారిగా నేను సంపాదించినదంతా నీకిస్తున్నాను. ఇక నావద్ద మిగిలిందేమీలేదు. ఉన్న దాంతోనే సంసార శకటాన్ని నడుపుకురావాలి, అన్నది పురుష కంఠస్వరం.

"మీ సంపాదన మన తిండికే బొటాబొటిగా సరిపోతున్నది. ఇప్పుడు మీ తల్లికి జబ్బు చేసింది. మందూ మాకులకు డబ్బు కావాలి కదా ? నేను మాత్రం ఏం చేయగలను చెప్పండి ?" అన్నది స్త్రీ కంఠస్వరం దీనంగా.

"నా దగ్గర దమ్మిడీ లేదు. కావాలంటే మూడు మంచి సలహాలను రాసి ఇవ్వగలను. వాటిని నువ్వు ఎవరికైనా అమ్మగలిగినట్టయితే, వేయి వరహాలు పలుకుతాయి. అప్పుడు మన అవసరాలకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు," అన్నది పురుష కంఠస్వరం.

"సలహాలను ఎవరు కొంటారు ?" అని వాపోయింది స్త్రీ కంఠస్వరం.

"మన అదృష్టం బావుంటే కొనే పుణ్యాత్ములు రాకపోరు. ఇదిగో మూడు సలహాలను ఈ చెట్టు బెరడు మీద రాశాను. వెళ్ళి దీనిని అమ్ముకుని రా !" అన్నది పురుష కంఠస్వరం.

ఆ మాటలు విన్న రవిచంద్రుడు దయా హృదయయుడు గనక, ఆ పేద దంపతులకు సాయపడాలనుకున్నాడు. ఆ పేదరాలు ఇంటినుంచి బయటకు రాగానే, ఆమెను సమీపించి, "అమ్మా ! నువ్వు నాకొక సహాయం చెయ్యాలి. నాకొక మంచి సలహా కావాలి. ఇవ్వగలవా ?" అని అడిగాడు.

ఆ స్త్రీ అతని వంక ఆశతో చూస్తూ, "ఒక్క సలహా ఏమిటి నాయనా ? ఈ బెరడు మీద ఆణిముత్యాల్లాంటి మూడు సలహాలు రాసి ఉన్నాయి. అయితే, వాటికి వరహాలు చెల్లించవలసి ఉంటుంది. అంత మొత్తం నీ దగ్గర ఉన్నదా ?" అని అడిగింది అనుమానంగా.

"సంతోషంగా చెల్లిస్తాను," అంటూ రవిచంద్రుడు వేలికి పెట్టుకున్న వజ్రపుటుంగరం తీసి ఆమెకిస్తూ, "ఇది వరహాలకన్నా ఎక్కువే చేస్తుంది !" అని చెప్పి సలహాలు రాసి ఉన్న చెట్టు బెరడును తీసుకున్నాడు.

ఉంగరాన్ని పుచ్చుకుని ఆ స్త్రీ సంతోషంగా తిరిగి వెళ్ళింది.

# పంచతంత్ర కథలు



సంకలనం
శ్రీచైతన్య

వెల
రూ.30

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | మోసానికి మోసం..! | 5 |
| 2. | యుక్తిపరుడు | 7 |
| 3. | మింటూ - చింటూ | 8 |
| 4. | మోసపోయిన కోడి | 9 |
| 5. | కుందేలు తెలివి | 10 |
| 6. | నిజమైన స్నేహితులు | 11 |
| 7. | కోతి-కొబ్బరికాయ | 12 |
| 8. | విడిపోతే... ఓడిపోతారు | 13 |
| 9. | ప్రయాణంలో తోడు | 13 |
| 10. | గర్వభంగం | 15 |
| 11. | లోకజ్ఞానం లేని పాండిత్యం | 16 |
| 12. | దేవుడిచ్చిన రూపం | 19 |
| 13. | చెడ్డవారితో స్నేహం... | 21 |
| 14. | మూర్ఖత్వంతో ముప్పు తప్పదు.. | 22 |
| 15. | మంచివారి మాటలు వినకపోతే... | 25 |
| 16. | మూర్ఖులకు సలహా ఇవ్వరాదు | 27 |
| 17. | తెలివి తక్కువ నక్క | 29 |
| 18. | తెలివైన ఎలుక | 31 |
| 19. | మూర్ఖపు కోతులు - అమాయకపు పక్షి | 33 |
| 20. | తొందరపాటు ఫలితం | 35 |
| 21. | తెలివిలేని చేపలు | 37 |
| 22. | పులి - బంగారు కంకణం | 38 |
| 23. | కాకి - ఎలుక - తాబేలు - లేడి | 40 |
| 24. | పులి వేషం వేసిన గాడిద | 41 |
| 25. | మెసకారి పిల్లి... ముసలి గద్ద | 43 |
| 26. | అపాయంలో ఉపాయం | 45 |

| | | |
|---|---|---|
| 27. | చెడ్డవారితో స్నేహం... | 47 |
| 28. | చెడ్డవారితో చెలిమి... | 49 |
| 29. | కుక్కపని గాడిద చేస్తే... | 51 |
| 30. | తేలుబుద్ధి | 53 |
| 31. | ఏనుగుతో స్నేహం | 54 |
| 32. | రాయి బంతి | 55 |
| 33. | కృతజ్ఞత | 56 |
| 34. | తెలివైన కోతి | 57 |
| 35. | మిత్రులు చేసిన సహాయం | 58 |
| 36. | దెబ్బకు దెబ్బ | 59 |
| 37. | నక్క తెలివి | 60 |
| 38. | తొండ తికమక | 62 |
| 39. | మూర్ఖపు ఏనుగులు - తెలివైన కుందేళ్లు | 63 |
| 40. | పగటి కలలు | 65 |
| 41. | తెలివితక్కువ కప్పలు | 68 |
| 42. | నక్క - డోలు | 71 |

## ఊదా ఎలుగుబంటి ఆహారం

ఊదా ఎలుగుబంటి తన ఆహారానికి దాదాపు 70% మొక్కలమీదే ఆధారపడుతుంది. ఈ శాఖాహారంతోపాటు, చిన్న చిన్న పురుగులనూ, ఎలుకలనూ, పిట్టలనూ, ఉడతలనూ, చిన్న జింకలనూ, కూడా ఊదా ఎలుగుబంటి పట్టి తింటుంది.

## తెలివిగల జంతుజాలం

చింపాంజీ, ఒరాంగ్ ఉటాంగ్, ఏనుగు, గొరిల్లా, కుక్క, గుర్రం, సీ–లయన్, ఎలుగుబంటి, పిల్లి మొదలైన జంతువులకు, మంచి జ్ఞాపకశక్తితోపాటు గ్రహణశక్తికూడా కలదని న్యూయార్క్ జూ మాజీ డైరెక్టర్ డా।। నీడ్ బ్లెయిర్ అభిప్రాయపడుతున్నారు.

## 8. విడిపోతే... ఓడిపోతారు !

అనగనగా ఓ అడవి. ఆ అడవిలో నాలుగు ఆవులు కలిసిమెలిసి ఉండేవి. అడవి దగ్గరున్న గ్రామానికి వెళ్లినా కలిసి వెళ్లివస్తుండేవి. మేతకి వెళ్లినా, నీళ్లకోసం ఏటికి వెళ్లినా కలిసే వెళుతూండేవి. ఎన్నో కబుర్లు చెప్పుకుంటూ హాయిగా కాలం గడిపేవి. కొన్నాళ్లకు అవి ఉన్న ప్రాంతంలోకి ఒక పులి వచ్చింది. అది ఆ ఆవుల్ని వాటిని ఒక్కటిగా ఎదుర్కొనడం కష్టమని గ్రహించింది.

ఎంత ప్రయత్నించినా వాటిమధ్య విభేదాలు రావడంలేదు. పులిని దూరంగానే చూసి పోతూఉన్నాయేగాని పలకరించడమైనా లేదు. ఒకరోజు ఒక ఆవు గడ్డి మేయడానికి కాస్తంత దూరం వెళ్లింది. అదను చూసి దాని దగ్గరికి పులి వెళ్లింది. ఇలా ఒకదాని వెంట ఒకటి తిరుగుతూంటే ప్రయోజనం లేదు. లోకం చాలా విశాలమైంది. ఎన్నో వింతలు ఉన్నాయి. చూసి తమలాగా ఆనందించాలని, ఇలానే ఉండిపోతే జీవితం వ్యర్థమవుతుందని ఊరిస్తూ చెప్పింది. పైగా ఎవరి ఆకలి వారిది గాని ఒకరి ఆకలి కోసం మరొకరు అవస్థలు పడటంలో అర్థం లేదని చెప్పింది. అది విన్న ఆ ఆవు నిజమేననుకుంది.

మర్నాటినుంచి మిగతా మూడింటికి కాస్తంత దూరంగానే ఉంటూ వచ్చింది. దాని పరిస్థితి తెలుసుకుని వాటిలో విభేదాలు తలెత్తాయి. అంతే ! కొద్దిరోజులకు నాలుగు ఆవులూ ఐకమత్యంతో ఉండక ఎవరి దారిన వారు తినడానికి, ఏటి దగ్గరికి నీటికోసం వెళుతున్నాయి. పులి వాటి స్థితిని గమనించి, ఎంతో సంతోషించింది. తన ఎత్తు పారిందనుకుంది. ఏటి దగ్గరికి వచ్చిన దాన్ని వచ్చినట్టు మీదపడి చంపి తినేయడం మొదలెట్టింది. అందుకే అన్నారు... చెప్పుడుమాటలు వింటే ఐకమత్యం దెబ్బతింటుందని.

## 9. ప్రయాణంలో తోడు !

పూర్వం కందుకూరు అనే గ్రామంలో రాఘవమ్మ అనే ఒక పెద్దావిడ ఉండేది. ఆమెకు ఒక కొడుకు. అతని పేరు గౌతముడు. తన ఊరిలోనూ, పరిసర గ్రామాలలోనూ గౌతముడు పౌరోహిత్యం చేసి కుటుంబాన్ని

## 13. చెడ్డవారితో స్నేహం...

ఒకానొక అడవిలో ఒక హంస ఉంది. అది సమీపంలోనే సరస్సులో విహరిస్తూ కాలం గడిపేది. కొంతకాలానికి ఒక కాకి అక్కడకు వచ్చింది. హంసను చూసిన కాకి దానితో ఎలాగైనా స్నేహం చేయాలనుకుంది. ఓరోజు కాకి ఆ హంస దగ్గరికి వెళ్ళి వినయంగా "అయ్యా ! హంసగారూ ! నేను నీలవర్ణుడనే కాకిని. ఎంతోకాలం నుండి ఎక్కడెక్కడో తిరిగి పొట్టపోసుకునేవాడిని. ఎందుకో మిమ్మలను చూడగానే మీతో స్నేహం చేయాలని అనిపించి మీ దగ్గరికి వచ్చాను !" అంది.

"ఓహో ! అలాగా ! కాకులకు, హంసలకు మధ్య జాతివైరం ఉంది. నీకూ, నాకూ స్నేహం కుదరదు. వెళ్ళిపో !" అంది హంస.

"లేదు ! మీరు ఆలా అనకండి, జాతివైరం అనేది ఒకప్పటి మాట ! మీతో స్నేహం చేయాలంటే నాకెంతో ఇష్టం.. అని కాకి బతిమాలుకుంది. 'జాతివైరాన్ని పక్కనపెట్టి ఇతనితో స్నేహం చేస్తే మంచిదా ? చెడ్డదా ? కాకివల్ల తనకేమైనా అపాయం ఉందా... అని ఆలోచించసాగింది హంస. 'అయ్యా ! తమరు మరీ లోతుగా ఆలోచన చేస్తున్నారు ? అప్పుడున్న కాలం – ఇప్పుడున్న కాలం వేరు? కాలం ఎంతో మారిపోయింది. మీరు అంతగా ఆలోచించకండి! అంది కాని. నువ్వెన్ని చెప్పినా నీతో స్నేహం చేయాలనిపించట్లేదు" అని సమాధానం చెప్పింది హంస. "సరే ! ఏం చేస్తాం ? నా ఖర్మ ఇలా ఉందిలే ! అని ఊరుకుంటాను. ఇక వెళతాను," అంది కాకి.

అది చూసి కాకిమీద హంసకి జాలేసి "సర్లే ! మనం ఇప్పటినుండి స్నేహంగా ఉందాం!" అని హంస అంది.

కాకి సంతోషంతో "హమ్మయ్య ! నాకొక స్నేహితుడు లభించాడు. ఇది చాలు !" అని అనుకుని, "నా స్నేహాన్ని అంగీకరించినందుకు ధన్యవాదాలు. ఇకముందు నీలోని మంచితనాన్ని నేను కూడా అలవాటు చేసుకొని నీలాగా నేను కూడా మంచి పేరు తెచ్చుకుంటాను," అంది.

కొన్నాళ్ళకి వేసవికాలంలో, ఓ రోజు మధ్యాహ్నం పూట ఓ వేటగాడు వేటాడుతూ అలసిపోయి, హంస నివాసం ఉంటున్న మర్రిచెట్టు కింద

# 38. తొండ తికమక

ఒక అందమైన అడవిలో ఒక తొండ ఉండేది. దానికి తన ఆకారం పట్ల ఆకృతి పట్ల అసంతృప్తి. ఎప్పుడూ వేరే జంతువులను చూసి వాటిలా ఉండాలని ఆశించేది. ఒకరోజు అడవిలో తపస్సు చేసుకుంటున్న ఒక మునిని చూసింది. ఆయనతో తన అసంతృప్తిని గురించి వివరించి తన ఆకృతిని మార్చమని కోరింది. "నేను నిన్ను మార్చలేను గానీ ఒక వరమిస్తాను, నేడు చీకటి పడేలోపు నీ అవతారాన్ని నీకు ఎలా కావాలో అలా మార్చుకోవచ్చు" అని వరమిచ్చాడు.

తొండ అడవిలో వెళ్తూ ఒక జింకను చూసింది. "ఈ జింక కొమ్ములు ఎంత అందంగా ఉన్నాయి, నాకూ ఇలాంటి కొమ్ములుంటే ఎంత బాగుండు" అనుకుంది. వెంటనే దానికి కొమ్ములు వచ్చేసాయి. మరికొంత దూరం నడిచాక ఒక నెమలిని చూసింది. దనాఇ అందమైన ఈకలను చూసి "ఇంత అందమైన ఈకలుంటే ఎంత బాగుండు" అనుకుంది. ఈకలు కూడా వచ్చేసాయి. ఇంకొంచె దూరం వెళ్ళగా ఒక ఏనుగు కనిపించింది. అది తన తొండంతో ఒక పెద్ద కొమ్మను విరుస్తోంది. "ఈ ఏనుగు తొండ ఎంత బలంగా ఉంది. నాకూ ఇలాంటి తొండం ఉంటే బాగుండు" అనుకుంది. వెంటనే దానికి తొండం పుట్టుకొచ్చింది. "అదేవిధంగా తాబేలు పెంకును, ఒంటె కాళ్ళను కోరి, ఒక విచిత్రమైన జంతువులా తయారయింది తొండ. తన వికృతమైన ఆకారంతో నడవడం కూడా కష్టమైపోయింది తొండకు. విపరీతమైన ఆకలి కూడా వేస్తోంది. ఇంతలో ఒక ఈగను చూసి దాన్ని నాలుకతో పట్టి తినాలని చూసింది. కానీ ఏది ? ఏనుగు తొండంతో ఈగను పట్టేదెలా ? కదలడానికి కూడ వీలుకాని తన ఆకృతిపై దానికి విరక్తి వచ్చి మళ్ళీ తాను మామూలు తొండలా మారాలని కోరుకుంది. ముని వరప్రభావంవల్ల తిరిగి మామూలు తొండలా మారి ఈగలను పట్టి తన కడుపు నింపుకుంది. అప్పుడు దానికి దాని ఆకారమే మేలని అనిపించింది. ఇంకెన్నడూ మరొకరిలా ఉండాలని కోరుకోలేదు.

## 39. మూర్ఖపు ఏనుగులు - తెలివైన కుందేళ్లు

పూర్వం కాశీపట్టణానికి ఉత్తర దిశలో ఉన్న ఒక అడవిలో ఒక పెద్ద సరస్సు ఉండేది. దాని పేరు చంద్రసరస్సు. ఆ సరస్సు పరిసరాలలో అనేక కుందేళ్ళు నివసించేవి. ఆ సరస్సులో నీళ్ళు తాగడానికి ప్రతిరోజు ఎన్నో ఏనుగులు వచ్చేవి. అలా వచ్చినప్పుడు వాటి కాళ్ళ కింద పడి చిన్న చిన్న కుందేళ్ళు చచ్చిపోతుండేవి. కొండలలాంటి ఏనుగులను కుందేళ్ళు ఏమి చేయగలుగుతాయి? రోజూ చచ్చిపోతున్న కుందేళ్ళను చూసి, మిగిలిన కుందేళ్ళ ఏడుస్తూ ఉండేవి.

ఒకరోజు కుందేళ్ళన్నీ కలిసి వాటి రాజైన శిలాముఖుడి దగ్గరికి వెళ్ళాయి. కుందేళ్ళను చూసి రాజు "ఏమిటి ? ఇంతమంది కలిసి ఒక్కసారిగా వచ్చారు. ఏమిటి విషయం ?" అన్నాడు. "మహారాజా ! మా బాధలను ఏమని చెప్పాలి? ఈ సరస్సు దగ్గరికి రోజూ నీళ్ళు తాగడానికి ఎన్నో ఏనుగులు వస్తున్నాయి. వాటి కాళ్ళ కిందపడి ఎన్నో కుందేళ్ళు చనిపోతున్నాతయి. ఆ ఏనుగులకు కొండంత శరీరం ఉంది. మేం చూస్తే ఎలుకలలాంటి శరీరాలు ఉన్నవాళ్ళం, వాటిని నిలువరించడం మా వల్ల కాదు కాబట్టి కుందేళ్ళు చనేఇపోకుండా ఉండడానికి మీరు ఏదైనా ఉపాయం చెప్తారని మీ వద్దకు వచ్చాం" అని కుందేళ్ళన్నీ చెప్పాయి.

కుందేళ్ళ బాధలు విన్న రాజు ఎంతగానో బాధపడ్డాడు. వాటి ఏడుపు చూసి తానుకూడా ఏడ్చేశాడు. ఎంతోసేపు ఆలోచించాడు. కాని కొండల్లాంటి ఏనుగులను ఎలా ఎదుర్కోవాలో రాజుకీ అర్థం కాలేదు. "నన్ను క్షమించండి, నాకూ ఈ విషయంలో ఏమీ తోచడం లేదు" అని శిలాముఖుడు రాజు అన్నాడు.

ఇంతలో ఇక్కడే కూర్చుని అందరి మాటలు వింటున్న విజయుడు అనే ఒక ముసలి కుందేలు "ఒక ఉపాయం ఉంది మహారాజా ! అంది. "ఓహో! విజయుడు గారు మీరా ! మా అందరికంటే వయసులో పెద్ద కాబట్టి మీకు తెలివి ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు ఏదైనా పరిష్కారం ఉంటే చెప్పండి" అన్నాడు శిలాముఖుడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Neeti+Kathalu+Panchatantra+Kathalu**

* * *